RNI NO:APTEL /2023/90201

POST REGD NO :NSV/15/2026-28

రాజధాని

తెలుగు దినపత్రిక

వాయిస్

web : www.rajadhanivoice.in rajadhanivoicedaily@gmail.com

రాజధాని వాయిస్ TELUGU DAILY

విలేఖరులు కావలెను

రాజధాని వాయిస్ తెలుగు దినపత్రికలో కోనసాగుటకు

గుంటూరు,పల్నాడు,జిల్లాలలో స్టాఫర్లు

నియోజకవర్గాలకు ఇంచార్జులు మరియు

మండలాల వారిగా విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించగలరు.

9030343195

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

సంపుటి : 03 | సంచిక : 08 | 28 శనివారం నవంబర్ 2026 | ఎడిటర్ : పాగళ్ల పూర్ణచంద్రరావు | పేజీలు : 4 | వెల : రూ.1/-

సీఎం విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో చుక్కెదురు



తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కుమద్రాస్ హైకోర్టులో చుక్కెదురైంది. పెరంబూర్ అసెంబ్లీ నియోజ కవర్గం నుంచి తన ఎన్నికను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను తిరస్కరించాలని కోరుతూ విజయ్ దాఖలు చేసిన పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అధినేత విజయ్ తిరుచ్చి, పెరంబూర్ స్థానాల నుంచి పోటీ చేశారు. అయితే, ఆయన గెలుపును సవాలు చేస్తూ పెరంబూర్ నియోజకవర్గానికి చెందిన దినేశ్ అనే ఓటరు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. స్థిరాస్తులకు సంబంధించి విజయ్ తన నామినేషన్‌లో పూర్తి వివరాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. వాస్తవాలను వక్రీకరించి, ఉద్దేశపూర్వకంగానే తప్పుడు సమాచారాన్ని వెల్లడించారని ఆరోపించారు. ఈ క్రమంలోనే ఎన్నికల పిటిషన్‌ను తిరస్కరించాలని కోరుతూ విజయ్ చేసిన విజ్ఞప్తిని పరిశీలించిన న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మీ నారాయణన్.. చివరకు కొట్టివేశారు.

టీఎంసీ రెబల్స్‌కు షాకిచ్చిన హైకోర్టు.. మమతా బెనర్జీకి భారీ విజయం

ఢిల్లీ, నవంబర్ 27: టీఎంసీ ఎమ్మెల్యేల తిరుగుబాటుతో ఇబ్బందుల్లో పడిన పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి భారీ ఊరట లభించింది. బెంగాల్ శాసనసభలో ప్రతిపక్ష నేతగా ఉన్న టీఎంసీ రెబల్ నేత రితబ్రత బెనర్జీ నియామకాన్ని కలకత్తా హైకోర్టు శుక్రవారం రద్దు చేసింది. ఇక, పార్టీ చీఫ్ విప్‌గా ఎమ్మెల్యే అక్రుజమాన్ నియామకాన్ని కూడా ఉన్నత న్యాయస్థానం పక్కనబెట్టింది. ప్రతిపక్ష నేత నియామకంపై స్పీకర్ నిర్ణయం అస్థిరంగా ఉందని కోర్టు ఈ సందర్భంగా వెల్లడించింది. ఈ విషయంలో మమతా బెనర్జీ వర్గం వాదనలు తిరిగి పరిశీలించా లని స్పీకర్ రతీంద్ర బోస్‌ను ఆదేశించింది. అనంతరం 10 రోజుల్లోగా కొత్త ప్రతిపక్ష నేత నియామకంపై ఉత్తర్వులు జారీ చేయాలని స్పష్టం చేసింది. దీంతో దీదీ వర్గానికి విజయం దక్కినట్లయ్యింది.

డీలిమిటేషన్‌పై కేంద్రం కీలక సవరణలు

- అన్ని రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాల సంఖ్య 50 శాతం పెంపు
- 2051 వరకు రాష్ట్రాల మధ్య ప్రాతినిధ్య నిష్పత్తి కొనసాగింపు
- మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమలుకు కొత్త ప్రతిపాదనలు
- నవంబర్ 30 నుంచి పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు



న్యూఢిల్లీ, రాజధాని వాయిస్ : నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. దక్షిణాది రాష్ట్రాల నుంచి వ్యక్తమైన ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని, డీలిమి టేషన్ తర్వాత ఏ రాష్ట్రానికీ ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ప్రస్తుతమున్న పార్లమెంటరీ ప్రాతినిధ్య నిష్పత్తి తగ్గకుండా రాజ్యాంగ సవరణ బిల్లులో మార్పులు ప్రతిపాదించింది. అన్ని రాష్ట్రాల్లోనూ లోక్‌సభ స్థానాలను ప్రస్తుత సంఖ్యతో పోలిస్తే 50 శాతం పెంచి, రాష్ట్రాల మధ్య సీట్ల నిష్పత్తిని 2051 వరకు కొనసాగించే ప్రతిపాదనకు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన శుక్రవారం సేవాతీర్థ్‌లో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. ఈ సమావేశం మధ్యాహ్నం ఒంటిగంటకు జరిగింది. కొత్త ప్రతిపాదన ప్రకారం ప్రతి రాష్ట్రానికి ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాల సంఖ్యను 50 శాతం పెంచనున్నారు. రాష్ట్రాల మధ్య ప్రాతినిధ్య నిష్పత్తిని 2051 వరకు యథాతథంగా కొనసాగించేలా నిబంధనలు రూపొంది స్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం 543గా ఉన్న లోక్‌సభ ఎన్నికైన సభ్యుల సంఖ్య ఈ పెంపుతో సుమారు 816కు చేరే అవకాశం ఉంది. రాజ్యాంగంలో గరిష్ఠ పరిమితిని 850 స్థానాలుగా ప్రతిపాదిస్తున్నారు. ఈ మార్పులతో జనాభా పెరుగుదల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగినా దక్షిణాది రాష్ట్రాల ప్రస్తుత ప్రాతినిధ్య వాటా తగ్గకుండా చూడాలన్నది కేంద్రం ఉద్దేశంగా తెలుస్తోంది.

ఈ బిల్లుకు పార్లమెంటులో మూడింట రెండొంతుల ప్రత్యేక మెజారిటీ అవసరం. ఏప్రిల్‌లో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో అవసరమైన మద్దతు పొందలేకపోవడంతో ఆమోదం పొందలేదు. ఈ నేపథ్యంలో తాజా ప్రతిపాదనల్లో అన్ని రాష్ట్రాల సీట్లను ఒకే నిష్పత్తిలో పెంచే అంశాన్ని చేర్చినట్లు వార్తలు వెలువడ్డాయి. డీఎంకేకు చెందిన 22 మంది, ఎన్సీపీ (శరద్ పవార్ వర్గం)కు చెందిన ఎనిమిది మంది ఎంపీల మద్దతు ఈ బిల్లు ఆమోద ప్రక్రియలో ప్రాధాన్యం సంతరించుకోనుంది. అయితే బిల్లు ఆమోదానికి అవసరమైన సంఖ్యాబలం సభలో హాజరై ఓటు వేసే సభ్యుల సంఖ్యతో పాటు రాజ్యాంగంలోని ప్రత్యేక మెజారిటీ నిబంధనలపై ఆధారపడి ఉంటుంది. – 2లో..

రాష్ట్ర అభివృద్ధికి 30 కీలక నిర్ణయాలు

- ఎంఎస్ఎంఈ రైట్ టు బిజినెస్ బిల్లుకు కేబినెట్ ఆమోదం
- కియా, అదానీ, సెయింట్ గోబైన్ పెట్టుబడులకు ప్రోత్సాహకాలు
- అమరావతి నిర్మాణాలకు అదనపు నిధుల కేటాయింపు
- పరిశ్రమలు, విద్యుత్, భూ సమస్యలపై కీలక నిర్ణయాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



అమరావతి, రాజధాని వాయిస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రా మిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, రాజధాని నిర్మాణాలకు ఊతమిచ్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సుమారు మూడు గంటలపాటు వర్చువల్ విధానంలో కొనసాగిన ఈ సమావేశంలో మొత్తం 30 అంశాలతో కూడిన అజెండాకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్యత రహా పరిశ్రమలకు అనుమతుల ప్రక్రియను సులభతరం చేసే ఎంఎస్ఎంఈ రైట్ టు బిజినెస్ బిల్లు-2026కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పరిశ్రమల స్థాపనలో ఎదురయ్యే జాప్యాన్ని తగ్గించి, పారిశ్రామికవేత్తలకు వేగంగా అనుమతులు కల్పించడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశంగా ప్రభుత్వం భావిస్తోంది. పెట్టుబడులకు ప్రోత్సా హకాలు, అమరావతి నిర్మాణాలు, పారిశ్రామిక పార్కులు, భూ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై మంత్రివర్గం విస్తృతంగా చర్చించింది.రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు మార్గం సుగమం చేసేలా కియా, అదానీ, సెయింట్ గోబైన్ – 2లో..

వైఎస్ జగన్‌ను కలిసిన కొటారు అబ్బయ్య చౌదరి

- తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో భేటీ
- తండ్రి కొటారు రామచంద్రరావుతో కలిసి సమావేశం
- దెందులూరు నియోజకవర్గ రాజకీయ పరిణామాలపై చర్చ
- స్థానిక సమస్యలు, పార్టీ వ్యవహారాలపై సమాలోచన



తాడేపల్లి, నవంబర్ 27 : వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొటారు అబ్బయ్య చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో తన తండ్రి, పార్టీ సీనియర్ నాయకుడు కొటారు రామచంద్రరావుతో కలిసి ఆయన వైఎస్ జగన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దెందులూరు నియోజకవర్గంలో తాజా రాజకీయ పరిణామాలపై ప్రధానంగా చర్చించినట్లు అబ్బయ్య చౌదరి వెల్లడించారు. నియోజకవర్గంలో చోటుచేసుకుంటున్న రాజకీయ మార్పులు, పార్టీ పరిస్థితులు, స్థానికంగా ఎదురవుతున్న అంశాలను వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజా సమస్యలు, స్థానిక పరిస్థితులు – 2లో..

మహిళా సాధికారతకు రాజకీయ ప్రాతినిధ్యం కీలకం

- డీలిమిటేషన్‌తో దక్షిణాదికి అన్యాయం జరగదు
- రెండు బిల్లులకూ అన్ని రాజకీయ పార్టీలు మద్దతివ్వాలి
- బిల్లులను వ్యతిరేకించిన వారిని మహిళలు తిరస్కరిస్తారు
- -మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లులకు
- సీఎం చంద్రబాబు మద్దతు
- కేంద్రమంత్రి హెచ్‌డీ కుమారస్వామితో ఢిల్లీలో
- ముఖ్యమంత్రి మీడియా సమావేశం



ఢిల్లీ, రాజధాని వాయిస్ : మహిళలకు రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు, దేశ జనాభాకు అనుగుణంగా పార్లమెంటు స్థానాలను పెంచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ల అమలు, నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు వెళ్తోందని పేర్కొన్నారు. ఈ కీలక నిర్ణయాలకు మద్దతు తెలిపేందుకే ఢిల్లీకి వచ్చినట్లు వెల్లడించారు. కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి, ఇతర కేంద్ర మంత్రులు రామ్మోహన్నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ల అంశం ఇప్పుడు కీలక దశకు చేరుకుందని చంద్రబాబు పేర్కొన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న నిర్ణయం చారిత్రాత్మకమని అభివర్ణించారు. అన్ని రంగాల్లో మహిళలు ముందుకు దూసుకుపోతున్నారని, విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో తమ ప్రతిభను నిరూపించుకుంటు న్నారని చెప్పారు. ఇప్పుడు రాజకీయ రంగంలోనూ వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన సమయం వచ్చిందన్నారు. మహిళా సాధికారతకు సామాజిక, ఆర్థిక, రాజకీయ భాగస్వామ్యం ఎంతో కీలకమని ముఖ్యమంత్రి వివరించారు.

జనాభాకు అనుగుణంగా ప్రాతినిధ్యం పెరగాలి

1971 జనాభా లెక్కల ఆధారంగా 1976లో నియోజకవర్గాల పునర్విభజన జరిగిందని, ఆ తర్వాత కూడా పాత జనాభా ప్రాతిపదికనే లోక్‌సభ స్థానాల సంఖ్య కొనసాగుతోందని చంద్రబాబు వివరించారు. అప్పట్లో దేశ జనాభా 58.8 కోట్లుగా ఉండగా, లోక్‌సభలో 543 స్థానాలు ఉన్నాయని గుర్తుచేశారు. ప్రస్తుతం దేశ జనాభా సుమారు 147 కోట్లకు చేరుతున్న నేపథ్యంలో అదే 543 స్థానాలతో కొనసాగడం సమంజసం కాదన్నారు. జనాభా పెరుగుదలకు అనుగుణంగా ప్రజాప్రతినిధుల సంఖ్య కూడా పెరగాలని అభిప్రాయపడ్డారు. 1971లో ప్రతి పది లక్షల మందికి ఒక ఎంపీ ప్రాతినిధ్యం వహించే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం సుమారు 27 లక్షల మందికి ఒక ఎంపీ ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గాల సంఖ్యను 50 శాతం పెంచితే ప్రతి 18 లక్షల మందికి ఒక ఎంపీ ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంటుందన్నారు. ప్రజల సమస్యలను పార్లమెంటులో సమర్థంగా ప్రస్తావించేందుకు, ప్రజాస్వామ్య ప్రాతినిధ్యాన్ని విస్తరించేందుకు ఇది దోహదపడుతుందని చెప్పారు.

దక్షిణాది ప్రయోజనాలకు భంగం కలగదు

జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు గతంలో దేశానికి ఆదర్శంగా నిలిచాయని సీఎం గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాను ముఖ్యమంత్రిగా ఉన్న – 2లో..

మిగిలిన రెండు దశల్లోనూ ఇదే జోరు కొనసాగించాలి: నారా లోకేశ్



అమరావతి, రాజధాని వాయిస్ : తొలి దశ పంచా యతీ ఎన్నికల విజయంతో సంతృప్తి చెందొద్దని.. మిగిలిన రెండు దశల్లోనూ ఇదే జోరు కొనసాగించాలని తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ అన్నారు. గెలు పుపై ధీమాతో నిర్లక్ష్యం వద్దని, ప్రతి ఎన్నికనూ ప్రతిష్ఠా త్మకంగా తీసుకోవాలని స్పష్టం చేశారు. పార్టీ ముఖ్య నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడా రు. ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులకు అభినంద నలు తెలిపారు. 2024 ఎన్నికల్లో మొదలైన కూటమి విజయ పరంపర పంచాయతీ ఎన్నికల్లోనూ కొనసాగుతోందన్నారు.రాబోయే రెండు, మూడు విడతల్లోనూ కూటమి బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించాలని లోకేశ్ ఆకాంక్షించారు. పోలింగ్ శాతం పెరిగే కొద్దీ మెజార్టీలు కూడా పెరుగుతాయని, ప్రతి ఓటునూ కీలకంగా భావించి పనిచేయాలని సూచించారు. పట్టణ, పరిషత్ ఎన్నికల్లో కష్టపడిన దానికంటే ఎక్కువగా పంచాయతీ ఎన్నికల్లో శ్రమించాలని పిలుపునిచ్చారు. జనసేన, భాజపా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఎన్నికలు లేని నియోజ కవర్గాల నేతలు సైతం అవసరమైన చోట ప్రచార బాధ్యతలు చేపట్టాలని సూచించారు. సమస్య లుంటే పార్టీ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. బలహీనంగా ఉన్న చోట గెలుపే లక్ష్యంగా.. బలంగా ఉన్న చోట మెజార్టీ పెంచుకునేలా పనిచేయాలన్నారు. వరుస ఓటములతో వైకాపా ఫ్రస్ట్రేషన్‌లో ఉం దని.. ఆ పార్టీ నేతలు హింసకు పాల్పడుతున్నారని లోకేశ్ ఆరోపించారు. దాడులు, కుట్రల పట్ల అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలను సమర్థంగా ఎదుర్కోవాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

విజయవాడ ప్రజల నమ్మకాన్ని కాపాడుకుంటాం: మేయర్ వంగవీటి రాధాకృష్ణ

విజయవాడ, నవంబర్ 27 : నగర ప్రజలు ఇచ్చిన తీర్పు, ప్రజల నమ్మకాన్ని కాపాడుకుంటామని విజయవాడ మేయర్ వంగవీటి రాధాకృష్ణ అన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) నాయకత్వంలో నగరంలోని ముగ్గురు ఎమ్మెల్యేలు, కార్పొరేటర్ల సహకారంతో పనిచేస్తానని చెప్పారు. అందరం ఐక్యంగా ముందుకు సాగుతామన్నారు. విజయవాడలో మీడియాతో ఆయన మాట్లాడారు. నగర సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తానన్నారు. పారిశు ద్ధ్యం, వైద్య ఆరోగ్యానికి సంబంధించిన దస్త్రంపై తొలి సంతకం చేశానని.. 30 రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ చేపట్టబోతున్నామని చెప్పారు.విజయవాడ మేయర్‌గా వంగవీటి రాధాకృష్ణను చూడాలనేది నగర ప్రజల బలమైన కోరికగా ఉండేదని.. ఇప్పుడు అది నెరవేరిందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. “అమరావతికి ముఖద్వారం విజయవాడ. ఇది అత్యంత పురాతన నగరం. మేయర్ రాధాకృష్ణకు విజయవాడ కూటమి శ్రేణుల సహకారం ఉంటుంది. కొత్త కౌన్సిల్ ముందు ఎన్నో సవాళ్లున్నాయి. ట్రిపుల్ ఇంజిన్ సర్కార్‌తో సమర్థ నాయకత్వం వచ్చింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర ప్రభుత్వం సహకారంతో నిధులు తీసుకొస్తాం. అత్యధికంగా కేంద్ర నిధులు వచ్చేలా కృషి చేస్తాం. పీపీపీ మోడల్‌లో అభివృద్ధి పనులు చేపడతాం.

డీలిమిటేషన్‌పై కేంద్రం కీలక సవరణలు

ఈ నెల 30 నుంచి పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం కానున్నాయి. నవంబర్ 30న లోక్‌సభ సమావేశం కాగా, డిసెంబర్ 2న రాజ్యసభ సమావేశం కానుంది. డిసెంబర్ 3 వరకు సభా కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌లను కోరినట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. ఈ సమావేశాల్లో కీలకమైన బిల్లులు, దేశ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై చర్చ జరగనున్నట్లు తెలిపారు. ప్రత్యేక సమావేశాల్లో సభ్యులందరూ సభా కార్యకలాపాల్లో నిర్మాణాత్మకంగా పాల్గొనాలని రిజిజు విజ్ఞప్తి చేశారు. ప్రపంచం భారత పార్లమెంటరీ వ్యవస్థను గమనిస్తోందని, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా సభా సమావేశాలను బాధ్యతాయుతంగా నిర్వహించడం అందరి సమష్టి బాధ్యతని అన్నారు. సభ్యులు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయవచ్చని, అయితే సభా కార్యకలాపాలకు ఆటంకం కలిగించే వ్యాఖ్యలు, చర్యలకు దూరంగా ఉండాలని కోరారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లకు సంబంధించిన ప్రతిపాదనలు ఈ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశముండటంతో కేంద్రం, విపక్షాల మధ్య చర్చలు కీలకం కానున్నాయి.

వైఎస్ జగన్‌ను కలిసిన కొటారు అబ్బయ్య చౌదరి



, వాటికి సంబంధించిన వివిధ అంశాలపై సమావేశంలో అభిప్రాయాలు పంచుకున్నారు. ప్రజలకు సంబంధించిన సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చ జరిగినట్లు అబ్బయ్య చౌదరి తన సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.పార్టీకి సంబంధించిన పలు వ్యవహారాలు కూడా ఈ భేటీలో ప్రస్తావనకు వచ్చాయి. దెందులూరు నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, స్థానిక నాయకత్వానికి సంబంధించిన అంశాలపై సమాలోచనలు జరిగినట్లు ఆయన వెల్లడించారు. తన తండ్రి కొటారు రామచంద్రరావుతో కలిసి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌ను కలవడం సంతోషంగా ఉందని అబ్బయ్య చౌదరి పేర్కొన్నారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను సామాజిక మాధ్యమ వేదికగా వెల్లడిస్తూ వైఎస్ జగన్‌తో భేటీకి సంబంధించిన చిత్రాలను కూడా పంచుకున్నారు.

రాష్ట్ర అభివృద్ధికి 30 కీలక నిర్ణయాలు



సహా ఆరు సంస్థల పెట్టుబడి ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇటీవల నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఒప్పందాలు కుదుర్చుకున్న ఈ సంస్థలకు ప్రోత్సాహకాలు కల్పించే అంశంపై నిర్ణయం తీసుకుంది. పెనుకొండలో కియా రెండో ఆటోమొబైల్ ప్లాంట్, శ్రీకాకుళంలో అదానీ టైటానియం కాంప్లెక్స్, అచ్యుతాపురంలో సెయింట్ గోబైన్ గాజు తయారీ పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించింది. ఈ పరిశ్రమలు కార్యరూపం దాల్చితే రాష్ట్రంలో పారిశ్రామిక కార్యకలాపాలు విస్తరించడంతో పాటు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. కోసలనగరం పారిశ్రామిక పార్కు అభివృద్ధికి రూ.1,500 కోట్ల రుణం తీసుకునే ప్రతిపాదనకు, మూలపేటలో గ్రీన్‌ఫీల్డ్ రసాయన పరిశ్రమల పార్కు ఏర్పాటుకు కూడా కేబినెట్ నిర్ణయాలు తీసుకుంది.రాజధాని అమరావతి నిర్మాణ పనులకు సంబంధించి కూడా మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. సచివాలయ నిర్మాణ వ్యయాన్ని రూ.6,641 కోట్లకు పెంచే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. హైకోర్టు, శాసనసభ భవనాల నిర్మాణ పనుల పురోగతి, శాఖమూరులో అమరావతి సంగమం అభివృద్ధి, రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై చర్చించింది. రాజధాని గ్రామాల్లో రహదారులు, ఇతర ప్రాథమిక సదుపాయాల అభివృద్ధికి రూ.1,215 కోట్ల విలువైన పనులపై నిర్ణయం తీసుకుంది. అమరావతిని సమగ్ర మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయడంలో భాగంగా నిర్మాణాలకు అవసరమైన నిధులు, పనుల వేగవంతం, వివిధ శాఖల మధ్య సమన్వయంపై మంత్రివర్గం దృష్టి సారించింది.ఇంధన రంగంలో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంతో పాటు సంప్రదాయేతర విద్యుత్ వనరులను ప్రోత్సహించే అంశాలపైనా కేబినెట్ చర్చించింది. కోల్ ఇండియాతో ఏపీజెన్‌కో ఒప్పందం, సౌర విద్యుత్, పవన విద్యుత్, బయోగ్యాస్ ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి కీలక నిర్ణయాలు తీసుకుంది. మరోవైపు నిషేధిత భూముల జాబితా నుంచి అర్హత కలిగిన భూములను తొలగించడం, రైల్వేకోడూరులో భూ రికార్డుల సవరణ వంటి అంశాలకు ఆమోదం తెలిపింది. భూ సమస్యల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి పరిష్కారం కల్పించడంతో పాటు భూ రికార్డుల్లో పారదర్శకత పెంచేందుకు ఈ నిర్ణయాలు ఉపయోగపడనున్నాయి. ప్రభుత్వ సేవల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునే దిశగా మైక్రోసాఫ్ట్, గూగుల్ క్లౌడ్ సేవలను ఉపయోగించుకునే అంశంపైనా మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. మొత్తంగా రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులు పెంచడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, రాజధాని నిర్మాణాన్ని వేగవంతం చేయడం, విద్యుత్ ఉత్పత్తిని విస్తరించడం, భూ సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా మంత్రివర్గం నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ రంగానికి అనుమతుల సరళీకరణ కల్పించే రైట్ టు బిజినెస్ బిల్లు అమల్లోకి వస్తే చిన్న, మధ్యతరహా పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగే అవకాశం ఉంది. ఆరు సంస్థల పెట్టుబడి ప్రతిపాదనలకు ప్రోత్సాహకాలు కల్పించడం ద్వారా రాష్ట్ర పారిశ్రామిక రంగానికి మరింత ఊతం లభించనుంది. 30 అంశాల అజెండాకు ఆమోదం లభించడంతో ఆయా శాఖలు తదుపరి కార్యాచరణ చేపట్టాల్సి ఉంటుంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఎంత వేగంగా అమలవుతాయన్నది రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల వాస్తవ పురోగతిలో కీలకంగా మారనుంది.

ఎర్రచందనం అక్రమ రవాణాపై అటవీశాఖ మెరుపు దాడులు

- 114 ఎర్రచందనం దుంగలు, ఏడు వాహనాలు స్వాధీనం
- ముగ్గురు నిందితుల అరెస్టు
- ఐదు ప్రాంతాల్లో ఏకకాలంలో ప్రత్యేక ఆపరేషన్
- స్మగ్లింగ్ మూలాలను గుర్తించి
కఠిన చర్యలు తీసుకోవాలి: పవన్ కల్యాణ్



అమరావతి, రాజధాని వాయిస్ : ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడే స్మగ్లర్లకు భయం కలిగించేలా అటవీశాఖ, యాంటీ రెడ్ శాండర్స్ టాస్క్‌ఫోర్స్ అధికారులు ఆపరేషన్లు నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఎర్రచందనం దుంగల జోలికి వెళ్లాలంటేనే అక్రమ రవాణాదారులు వెనుకడుగు వేసే పరిస్థితి తీసుకురావాలని సూచించారు. అక్రమ రవాణా ముఠాలకు ఉన్న అన్ని మార్గాలను మూసివేసేలా వ్యూహాత్మకంగా చర్యలు చేపట్టాలన్నారు. వైఎస్ఆర్ కడప డివిజన్ పరిధిలో శుక్రవారం అటవీశాఖ అధికారులు నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో 114 ఎర్రచందనం దుంగలు, ఏడు వాహనాలను స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్స్‌కు అందిన విశ్వసనీయ సమాచారంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వైఎస్ఆర్ కడప డివిజన్ పరిధిలోని పలు మార్గాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు, గాలింపు చర్యలు చేపట్టారు. ఐదు ప్రాంతాల్లో ఏకకాలంలో నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో సినిమా తరహాలో అంబులెన్స్‌లు, కార్ల ద్వారా ఎర్రచందనం దుంగలను తరలిస్తున్న అక్రమ రవాణాదారులను గుర్తించారు. వెంటనే చర్యలు చేపట్టి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి అక్రమంగా తరలిస్తున్న దుంగలను, రవాణాకు ఉపయోగించిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న 114 ఎర్రచందనం దుంగలతో పాటు ఏడు వాహనాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో ఒక మారుతి సుజుకి స్విఫ్ట్ డిజైర్ కారు, రెండు టయోటా ఇన్నోవా కార్లు, రెండు ఆటోలు, ఒక ద్విచక్ర వాహనం, ఒక అంబులెన్స్ ఉన్నాయి. సాధారణ వాహనాలతో పాటు అత్యవసర సేవలకు ఉపయోగించే అంబులెన్స్‌ను కూడా అక్రమ రవాణాకు వినియోగించడం ఈ వ్యవహారంలో వెలుగుచూసింది. నిందితులు ఎక్కడి నుంచి దుంగలను సేకరించారు, ఎక్కడికి తరలించేందుకు ప్రయత్నించారు అనే వివరాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో పాల్గొన్న కడప జిల్లా అటవీశాఖ అధికారి, సిబ్బందిని పవన్ కల్యాణ్ అభినందించారు. సమన్వయంతో, వ్యూహాత్మకంగా వ్యవహరించి అక్రమ రవాణాను గుర్తించి నిందితులను పట్టుకోవడంపై ప్రశంసలు తెలిపారు. ఆపరేషన్ నిర్వహించిన విధానం, స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు, వాహనాలు, అరెస్టుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అటవీ సంపదను కాపాడటంలో అధికారులు ఇదే అప్రమత్తతను కొనసాగించాలని సూచించారు. ఈ వ్యవహారంలో ప్రస్తుతం తప్పించుకున్న ఇతర నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. కేవలం వాహనాలు, దుంగలను స్వాధీనం చేసుకోవడంతో దర్యాప్తును ముగించకుండా అక్రమ రవాణా వెనుక ఉన్న మూలాలను గుర్తించాలని స్పష్టం చేశారు. స్మగ్లింగ్ ముఠాల నెట్‌వర్క్, వారికి సహకరిస్తున్న వ్యక్తులు, రవాణా మార్గాలపై సమగ్ర విచారణ జరపాలని సూచించారు. అటవీ సంపదను కొల్లగొట్టే అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

యర్నగూడెంలో పద్మజకు మద్దతుగా దేవినేని ఉమ ప్రచారం



దేవరపల్లి, రాజధాని వాయిస్ : తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గంలోని దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలో పంచాయతీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బొల్లిన పద్మజకు మద్దతుగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమ కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను, ఓటర్లను కలుసుకున్నారు. పద్మజను సర్పంచ్‌గా గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం వంటి అంశాలను దేవినేని ఉమ ప్రస్తావించారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు సమర్థంగా ముందుకు సాగాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని వివరించారు. స్థానిక అవసరాలను గుర్తించి వాటికి ప్రాధాన్యం ఇచ్చినప్పుడే గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికలు గ్రామ భవిష్యత్తును నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి ఓటరు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో అభివృద్ధి పనులు ముందుకు సాగేందుకు ప్రజలంతా ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. కూటమి అభ్యర్థికి మద్దతు ఇవ్వడం ద్వారా గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బొల్లిన పద్మజకు మంచం గుర్తు కేటాయించడంతో, ఎన్నికల్లో ఆ గుర్తుపై ఓటు వేసి ఆమెను గెలిపించాలని దేవినేని ఉమ ఓటర్లను అభ్యర్థించారు. గ్రామ ప్రజల మద్దతుతో పద్మజ విజయం సాధిస్తే స్థానిక సమస్యల పరిష్కారానికి, మౌలిక వసతుల మెరుగుదలకు కృషి చేసే అవకాశం ఉంటుందని ప్రచారంలో వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెనుమర్రి సుబ్బరాజు, సీనియర్ నాయకుడు బల్ల సూర్యచక్రంతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామంలోని ఓటర్లను కలిసి అభ్యర్థికి మద్దతు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాభివృద్ధి అంశాలను ప్రజల ముందుకు తీసుకెళ్లారు.

భక్త కనకదాసకు సీఎం చంద్రబాబు నివాళులు

అమరావతి, రాజధాని వాయిస్ :సామాజిక తత్వవేత్త, భక్త కనకదాస జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కనకదాస చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి శ్రద్ధాంజలి సమర్పించారు. ఆయన జీవితాన్ని, సమాజానికి అందించిన సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. భక్త కనకదాస భారతీయ భక్తి ఉద్యమంలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్న మహనీయుడు. భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సమానత్వం, మానవతా విలువలను తన రచనలు, బోధనల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారు. సమాజంలోని వివక్ష, అసమానతలను ప్రశ్నిస్తూ ప్రతి మనిషికి గౌరవం, సమాన హక్కులు ఉండాలనే సందేశాన్ని అందించారు. కనకదాస రచనలు కన్నడ సాహిత్యంలో ప్రత్యేక గుర్తింపు పొందాయి. కీర్తనలు, భక్తి గీతాల ద్వారా సామాన్య ప్రజలకు ఆధ్యాత్మిక భావాలను సులభంగా చేరువ చేశారు. ఆయన రచనల్లో భక్తితో పాటు నైతిక విలువలు, సామాజిక చైతన్యం, మానవ సంబంధాల ప్రాధాన్యం ప్రతిబింబిస్తాయి.సామాజిక తత్వవేత్తగా కనకదాస చేసిన కృషి తరతరాలకు స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. సమాజంలో సమానత్వ భావన బలపడేందుకు, వివక్షకు తావులేని వాతావరణం ఏర్పడేందుకు ఆయన అందించిన సందేశాలు నేటికీ ప్రాసంగికంగా నిలుస్తున్నాయి. భక్తి మార్గం ద్వారా సామాజిక మార్పు సాధ్యమనే ఆలోచనను ఆయన తన జీవితంతో చాటి చెప్పారు. భక్త కనకదాస జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకోవడం, సమాజంలో సోదరభావం, సమానత్వం, మానవతా విలువలను పెంపొందించుకోవడం అవసరమనే సందేశం ఈ నివాళి కార్యక్రమం ద్వారా వెళ్లడైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి ఆయనకు గౌరవపూర్వకంగా శ్రద్ధాంజలి సమర్పించారు.

మహిళా సాధికారతకు రాజకీయ ప్రాతినిధ్యం కీలకం

సమయంలో కుటుంబ నియంత్రణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి, ప్రచార కార్యక్రమాల ద్వారా సంతానోత్పత్తి రేటును తగ్గించగలిగామని వివరించారు. ప్రస్తుతం పరిస్థితులు మారాయని, జనాభా నియంత్రణతో పాటు జనాభా నిర్వహణపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఫెర్టిలిటీ రేటు తక్కువగా ఉన్న నేపథ్యంలో 2026 జనాభా లెక్కలను మాత్రమే ప్రాతిపదికగా తీసుకుని నియోజకవర్గాల పునర్విభజన చేపడితే ఈ రాష్ట్రాలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. జనాభా నియంత్రణలో ముందున్న రాష్ట్రాలు రాజకీయ ప్రాతినిధ్యం విషయంలో నష్టపోకూడదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రతి రాష్ట్రంలోనూ ప్రస్తుతం ఉన్న స్థానాలపై 50 శాతం అదనపు సీట్లు పెంచే విధానం తీసుకురావడం సముచితమన్నారు. దీనివల్ల దక్షిణాది రాష్ట్రాలకు కూడా పూర్తి ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. ప్రజల్లో అనవసరమైన అసంతృప్తి, ఆందోళనలు తలెత్తకుండా, అన్ని ప్రాంతాలకు సమాన న్యాయం జరిగేలా డీలిమిటేషన్ ప్రక్రియ ఉండాలని అభిప్రాయపడ్డారు.

ఏపీకి 25 నుంచి 38 స్థానాలు

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 25 లోక్‌సభ స్థానాలు ఉన్నాయని, 50 శాతం సీట్ల పెంపు జరిగితే ఆ సంఖ్య 38కి చేరుతుందని చంద్రబాబు వివరించారు. తమిళనాడులో 59, కర్ణాటకలో 42, తెలంగాణలో 26, కేరళలో 30కి లోక్‌సభ స్థానాలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. మొత్తంగా దక్షిణాది రాష్ట్రాల్లో పార్లమెంటు స్థానాల సంఖ్య 195కు చేరుతుందని పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాలకు సమానంగా సీట్ల పెంపు జరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడటంతో పాటు దేశవ్యాప్తంగా ప్రజాప్రాతినిధ్యం విస్తరిస్తుందని చెప్పారు. 2001 నియోజకవర్గాల పునర్విభజన తర్వాత కూడా జనాభా పెరుగుదలకు అనుగుణంగా ప్రాతినిధ్యం పెరగలేదని, ప్రస్తుతం ప్రతి ఎంపీపై అధిక జనాభా భారం ఉందని వివరించారు. కొత్త డీలిమిటేషన్ ద్వారా ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. 2029 ఎన్నికల నాటికి నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సిన అవసరం ఉందని, మహిళా రిజర్వేషన్ల అమలుకు కూడా ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు.

మహిళా సాధికారతకు ఎన్టీఆర్ పునాది

మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని చంద్రబాబు గుర్తుచేశారు. 1986లోనే స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి రాజకీయాల్లో వారి భాగస్వామ్యానికి పునాది వేశారని చెప్పారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డ్వాక్రా సంఘాల ద్వారా మహిళల ఆర్థిక సాధికారతకు కృషి చేశానన్నారు. నేడు రాష్ట్రంలోని డ్వాక్రా మహిళలు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారని పేర్కొన్నారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించేందుకు 'స్వయం' బ్రాండ్‌ను తీసుకొచ్చామని, వాటిని అంతర్జాతీయ మార్కెట్లకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. విద్య, ఉద్యోగాల్లో మహిళలకు అవకాశాలు పెంచడంతో పాటు ఆర్టీసీలో డ్రైవర్లు, కండక్టర్ల నియామకాల్లోనూ ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు. ఏపీలో స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించినప్పటి నుంచి వారి రాజకీయ భాగస్వామ్యం క్రమంగా పెరుగుతోందన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పది మేయర్ స్థానాల్లో ఎనిమిది స్థానాలను మహిళలు గెలుచుకున్నారని చెప్పారు. వివిధ సామాజిక



వర్గాలకు చెందిన మహిళలు నగరాల ప్రథమ పౌరులుగా బాధ్యతలు చేపట్టడం సంతోషకరమన్నారు.

దేశ భవిష్యత్తుకు మహిళల భాగస్వామ్యం కీలకం

మహిళా రిజర్వేషన్ల కోసం ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఇప్పటికే తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని చంద్రబాబు తెలిపారు. ఈ అంశంపై తమ ప్రభుత్వం నిరంతరం కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తోందన్నారు. ప్రధాని మోదీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నాలు ప్రశంసనీయమని, ఈ చారిత్రాత్మక నిర్ణయం దేశ మహిళల ఆకాంక్షలను నెరవేరుస్తుందని పేర్కొన్నారు. గతంలో మాజీ ప్రధాని దేవెగౌడ హయాంలోనూ మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టినా వివిధ కారణాలతో ఆమోదం పొందలేకపోయిందని గుర్తుచేశారు. గత సమావేశాల్లో కొన్ని రాజకీయ పార్టీలు ఈ బిల్లును వ్యతిరేకించాయని, అలాంటి తప్పిదాలు మరోసారి జరగకూడదని విజ్ఞప్తి చేశారు. మహిళలకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నప్పుడు దానికి మద్దతు ఇవ్వాల్సిన బాధ్యత అన్ని పార్టీలపై ఉందన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరారు.

టీడీపీ కేంద్ర కార్యాలయ నూతన భవనాల పనుల పరిశీలన

- మంగళగిరిలో నిర్మాణ పనులను పరిశీలించిన పల్లా శ్రీనివాసరావు
- విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హాజరు
- నిర్మాణ పనుల పురోగతిపై క్షేత్రస్థాయిలో సమీక్ష
- సకాలంలో పనులు పూర్తి చేయాలని సిబ్బందికి సూచనలు



మంగళగిరి, రాజధాని వాయిస్ : మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయ ప్రాంగణంలో నూతన భవనాల నిర్మాణ పనుల పురోగతిని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పరిశీలించారు. విశాఖపట్నం తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుతో కలిసి ఆయన నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి, జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యాలయ ప్రాంగణంలో చేపట్టిన నూతన భవనాల నిర్మాణం ఏ దశలో ఉందనే విషయాన్ని సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, ప్రస్తుతం కొనసాగుతున్న నిర్మాణ కార్యకలాపాల వివరాలను సమీక్షించారు. వివిధ విభాగాల పనుల పురోగతిని పరిశీలిస్తూ నిర్మాణానికి సంబంధించిన అంశాలపై ఆరా తీశారు.నిర్మాణ పనులు నిర్దేశిత ప్రణాళిక ప్రకారం కొనసాగుతున్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించారు. పనుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత సిబ్బందితో చర్చించారు. నిర్మాణానికి సంబంధించిన ప్రతి అంశాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు.నూతన భవనాల నిర్మాణం సకాలంలో పూర్తయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని పల్లా శ్రీనివాసరావు సిబ్బందికి సూచించారు. పనుల్లో జాప్యం జరగకుండా సమన్వయంతో వ్యవహరించాలని, నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం నిర్మాణ కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ పరిశీలనలో పల్లా శ్రీనివాసరావుతో పాటు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయ ప్రాంగణంలో జరుగుతున్న నూతన భవనాల నిర్మాణ పనుల పురోగతిని వారు సమీక్షించి, పనులు నిర్దేశిత సమయంలో పూర్తయ్యేలా సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు.

రెండో విడత పంచాయతీ ఎన్నికల సిబ్బంది మూడో విడత ర్యాండమైజేషన్ పూర్తి

పల్నాడు, రాజధాని వాయిస్ : పల్నాడు జిల్లాలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ సిబ్బంది మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్, జిల్లా ఎన్నికల అథారిటీ డాక్టర్ కృతికా శుక్లా శుక్రవారం నిర్వహించారు. నవంబర్ 27న చేపట్టిన ఈ ప్రక్రియలో ఎన్నికల విధులకు సిబ్బందిని కేటాయించే అంశంపై చర్యలు తీసుకున్నారు. జనరల్ అబ్జర్వర్ సమక్షంలో ఈ కార్యక్రమం కొనసాగింది. రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు అవసరమైన సిబ్బంది కేటాయింపులో భాగంగా మూడోసారి ర్యాండమైజేషన్ చేపట్టారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు కేటాయించే ప్రక్రియను ఈ సందర్భంగా నిర్వహించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన విధుల కేటాయింపులో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకున్నారు. జనరల్ అబ్జర్వర్ సమక్షంలో ర్యాండమైజేషన్ నిర్వహించడం ద్వారా పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది కేటాయింపు ప్రక్రియను పర్యవేక్షించారు. ఎన్నికల విధులకు సంబంధించిన సిబ్బంది ఎంపిక, కేటాయింపులు పారదర్శకంగా జరగాలనే ఉద్దేశంతో ఈ ప్రక్రియ చేపట్టారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పక్షపాతానికి తావులేకుండా విధుల కేటాయింపు చేపట్టడం ఈ ప్రక్రియలో ప్రధాన అంశంగా ఉంది.రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అవసరమైన సిబ్బంది



కేటాయింపులో ఈ మూడో విడత ర్యాండమైజేషన్ కీలక దశగా నిలిచింది. పోలింగ్ కేంద్రాల వారీగా సిబ్బందిని కేటాయించే ప్రక్రియను ఎన్నికల అధికారులు పర్యవేక్షించారు. జనరల్ అబ్జర్వర్ సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా ఎన్నికల సిబ్బంది కేటాయింపులో పారదర్శకతకు ప్రాధాన్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అథారిటీ డాక్టర్ కృతికా శుక్లా, జనరల్ అబ్జర్వర్ పాల్గొన్నారు. రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం పోలింగ్ సిబ్బంది మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకతను నిర్ధారించే చర్యల్లో భాగంగా ఈ ప్రక్రియ చేపట్టినట్లు జిల్లా యంత్రాంగం వెల్లడించింది.

విజయనగరం జిల్లాలో 38 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం.. 183 స్థానాలకు ఎన్నికలు

